05-02-2022 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - వివేకవంతులుగా అయ్యి తమ చార్టును చూసుకోండి, ఏ కర్మేంద్రియము మోసం చేయడం లేదు కదా! రోజంతటిలో ఏదైనా పొరపాటు జరిగినట్లయితే, తమను తాము శిక్షించుకోండి"

ప్రశ్న:- తండ్రితో సత్యమైన వ్యాపారం చేయడానికి మరియు ఉన్నత పదవిని పొందడానికి ఆధారమేమిటి?

జవాబు:- తండ్రితో సత్యమైన వ్యాపారం చేయాలంటే, తండ్రి యొక్క ప్రతి డైరెక్షన్ పై నడుచుకోండి. బాబా అంటారు, పిల్లలూ, ఒకవేళ ఉన్నత పదవిని పొందాలంటే, లోపల ఏవైతే చెడు అలవాట్లు ఉన్నాయో, వాటిని తొలగించండి. చెడు దృష్టి, క్రోధము మొదలైనవాటి వలన చాలా నష్టం కలుగుతుంది, అందుకే తండ్రి అర్థం చేయించిన కర్మ-అకర్మ-వికర్మల గుహ్య గతిని బుద్ధిలో ఉంచుకోండి.

ఓంశాంతి. పిల్లలూ, ఆత్మాభిమానులుగా అయి కూర్చున్నారా? ప్రతి విషయము తమను తాము ప్రశ్నించుకోవాల్సి ఉంటుంది. బాబా యుక్తిని తెలియజేస్తారు, మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోండి, మేము ఆత్మాభిమానులుగా అయి కూర్చున్నామా? తండ్రిని స్మృతి చేస్తున్నామా? ఇది మీ సైన్యము. ఆ సైన్యంలో కేవలం యువత ఉంటారు. మీ ఈ సైన్యంలో వృద్ధులు, యువత, పిల్లలు మొదలైనవారంతా ఉన్నారు. 80-90 సంవత్సరాల వృద్ధులు కూడా ఉన్నారు. ఈ సైన్యము మాయపై విజయం పొందేందుకు ఉంది. ప్రతి ఒక్కరు మాయపై విజయాన్ని పొంది తండ్రి నుండి అనంతమైన వారసత్వాన్ని తీసుకోవాలి. మాయ చాలా శక్తివంతమైనది, చాలా ప్రబలమైనది. చాలా తుఫానులను తీసుకొస్తుంది. ప్రతి ఒక్క కర్మేంద్రియము మోసం చేస్తుంది. అన్నింటికన్నా ఎక్కువ మోసం చేసేటువంటి కర్మేంద్రియం ఏది? కనులు అన్నింటికన్నా ఎక్కువ మోసం చేస్తాయి. పిల్లలకు అర్థం చేయించడం జరుగుతుంది - పతి-పత్ని అయినా కానీ, బుద్ధితో, మేము బి.కె.లము అని భావించండి. లేకపోతే కనులు చాలా మోసం చేస్తాయి. రోజంతటిలో ఏ కర్మేంద్రియం మమ్మల్ని మోసం చేసింది - ఇది కూడా చార్టులో రాయాలి. నంబరువన్ మోసం చేసేవి కనులు. కనులు చాలా నష్టం కలిగిస్తాయి. సూరదాస్ యొక్క ఉదాహరణ ఉంది, కనులు నన్ను మోసం చేస్తున్నాయి అని చూసి, కనులు తొలగించేసుకున్నారు. పిల్లలు సేవనైతే చాలా బాగా చేస్తారు - కానీ మాయ కూడా తక్కువేమీ కాదు. కనులు చాలా మోసం చేస్తాయి మరియు పూర్తిగా పదభ్రష్టులుగా చేసేస్తాయి. తెలివైన, చురుకైన పిల్లలు ఎవరైతే ఉంటారో, వారు, నేను ఏ పొరపాటు చేయలేదు కదా! అని రోజంతా నోట్ చేసుకుంటారు. భక్తి మార్గంలో కూడా, ఈ పని ఇక మళ్ళీ ఎప్పుడూ చేయము అనేది గుర్తుండాలి అని తమకు తాము చెంపదెబ్బలు వేసుకుంటారు. అలాగే, ఇందులో కూడా గమనం పెట్టుకోండి. ఒకవేళ కనులు ఎక్కడైనా మోసం చేసినట్లయితే, తమను తాము శిక్షించుకోండి. అక్కడ నుండి పక్కకు వెళ్ళిపోవాలి. నిలబడి చూస్తూ ఉండిపోకూడదు. సన్యాసులు చాలా వరకు కనులు మూసుకొని కూర్చుంటారు. స్త్రీని చూడనే చూడరు. అక్కడ పురుషులను ముందు, స్త్రీలను వెనుక కూర్చోబెడతారు. ఇక్కడ కూడా పిల్లలైన మీరు శ్రమ చేయాలి. విశ్వ రాజ్యాన్ని పొందడం పిన్నమ్మ ఇంటికి వెళ్ళినట్లు కాదు (అంత సులభం కాదు).

ఇప్పుడు పిల్లలైన మీరు సంగమయుగంలో ఉన్నారు. బాబా అంటారు, సంగమము అన్న పదంతో పాటు పురుషోత్తమ అన్న పదాన్ని కూడా తప్పకుండా రాయండి, అప్పుడు ఎవరికైనా అర్థం చేయించడం సులభమవుతుంది. ఇది పురుషోత్తమ సంగమయుగము, ఇప్పుడు మీరు మనుష్యుల నుండి దేవతలుగా అవుతారు. మనుష్యులను దేవతలుగా తయారుచేయడానికి భగవంతునికి ఎంతో సమయం పట్టదు - అని గాయనముంది కదా. ఏ మనుష్యులు? కలియుగీ మనుష్యులు. దేవతలైతే సత్యయుగంలో ఉంటారు. కావున, కలియుగీ మనుష్యులను దేవతలుగా, నరకవాసులను స్వర్గవాసులుగా తయారుచేయడానికే తండ్రి వస్తారు. ఇది కూడా ఇప్పుడు మీకు తెలుసు. మనుష్యులైతే ఘోర అంధకారంలో పడి ఉన్నారు. ఎప్పటికీ స్వర్గాన్ని చూడను కూడా చూడలేనివారు చాలామంది ఉన్నారు. తండ్రి అంటారు, మీ ఈ ధర్మం సుఖాన్ని ఇచ్చేది. హెవెన్లీ గాడ్ ఫాదర్ (స్వర్గ స్థాపన చేసే భగవంతుడు) అని పాడుతారు కూడా, కానీ వారు స్వర్గాన్ని స్థాపన చేసారు అనేది తెలియదు. ఇతర ధర్మాల వారు కూడా హెవెన్లీ గాడ్ ఫాదర్ (స్వర్గ స్థాపన చేసే భగవంతుడు) అని అంటారు, కానీ స్వర్గంలో మా పాత్ర లేదు అనే విషయం వారికి తెలియదు. ప్యారడైజ్ (స్వర్గం) ఉండేదని క్రిస్టియన్లు స్వయంగా అంటారు. ఈ దేవీ-దేవతలను భగవాన్-భగవతీ అని కూడా అంటారు. కానీ, తప్పకుండా భగవంతుడే వారిని భగవాన్-భగవతీగా తయారుచేసి ఉంటారు అనేది అర్థం చేసుకోరు. మిమ్మల్ని తండ్రి ఇప్పుడు అలా తయారుచేస్తున్నారు. కావున మీరు శ్రమించాలి కూడా. నన్ను ఏ కర్మేంద్రియము మోసం చేస్తుంది అని స్వయాన్ని ప్రతి రోజూ ప్రశ్నించుకోండి. నాలుక కూడా తక్కువైనదేమీ కాదు. మంచి పదార్థాన్ని

చూసినట్లయితే, ఇది తినాలి... అని మనసు కలుగుతుంది. ఇంతకుముందు పిల్లలైన మీ కచేరీ జరిగేది. పొరపాట్లు చెప్పేవారు. శివబాబా యజ్ఞం నుండి ఏ వస్తువునైనా దొంగతనం చేయడం చాలా చెడ్డది. కానీ, మాయ చాలామందిని ముక్కుతో పట్టుకుంటుంది. కావున తండ్రి అంటారు, పిల్లలూ, చెడు అలవాట్లు ఏవైతే ఉన్నాయో, వాటిని తొలగించాలి. లేదంటే ఉన్నత పదవిని పొందలేరు. స్వర్గంలోకైతే వెళ్తారు కానీ రాజు ఎక్కడ, ప్రజలెక్కడ... ప్రజలలో కూడా పేదవారు, షావుకారులు ఉంటారు. కావున కర్మేంద్రియాలను చాలా సంభాళించుకోవాలి. చార్టు పెట్టుకోవాలి - ఇది కూడా వ్యాపారం కదా. ఎవరో అరుదుగా ఈ వ్యాపారం చేస్తారు.

తండ్రి అర్థం చేయిస్తారు, పిల్లలూ, ఒకవేళ నాతో వ్యాపారం చేయాలంటే, ఉన్నత పదవి పొందాలంటే, డైరెక్షన్లపై నడుచుకోండి. మాయ మిమ్మల్ని తప్పకుండా మరపింపజేస్తుంది, ఒకవేళ తండ్రి మతంపై నడుచుకోనట్లయితే, చివర్లో అన్నీ సాక్షాత్కారమవుతాయి. అప్పుడు మీరు చాలా పశ్చాత్తాపపడతారు. ఇప్పుడైతే అందరూ, మేము నరుడి నుండి నారాయణునిగా అవుతామని అంటారు. కానీ, తమను తాము ప్రశ్నించుకుంటూ ఉండండి, బాబా డైరెక్షన్లను అమలులోకి తీసుకురండి, అప్పుడు చాలా ఉన్నతి జరుగుతుంది. రోజంతటి చార్టును చూడండి. కనులైతే ఎక్కడా మోసం చేయలేదు కదా! గమ్యము చాలా ఉన్నతమైనది, అందుకే 8 రత్నాలు మాత్రమే పాస్ విత్ ఆనర్ (గౌరవప్రదంగా ఉత్తీర్ణులు) అవుతారు. 9 రత్నాలు కూడా ఉంటారు, అందులో నంబరువన్ అయితే బాబా. ఇక మిగిలినవారు 8 రత్నాలు. ఎప్పుడైనా ఏదైనా గ్రహచారం కూర్చుంటే, 8 రత్నాల ఉంగరాన్ని ధరిస్తారు. కావున పాస్ విత్ హానర్ (గౌరవప్రదంగా ఉత్తీర్ణులు) గా 8 మంది మాత్రమే అవుతారు. మిగిలినవారికి ఏదో ఒక మచ్చ ఉంటుంది, ఇందులో చాలా శ్రమ ఉంది. ఇది రావణరాజ్యం కదా. సత్యయుగంలో అసలు ఈ విషయాలే ఉండవు ఎందుకంటే రావణరాజ్యం ఉండదు. ఉన్నత పదవినిచ్చేందుకు భగవంతుడు మిమ్మల్ని చదివిస్తారు. ఆలోచించండి. గురువులను కూడా ఆశ్రయిస్తారు కదా. వీరైతే సద్గురువు. వారైతే సర్వవ్యాపి అని అంటూ తండ్రి నుండి విముఖులుగా చేసేసారు. మీరు అర్థం చేయించవచ్చు - తండ్రి అంటారు, నన్నొక్కడినే స్మృతి చేయండి. నేను పతిత-పావనుడను. మీరేమో రాయి రప్పలలో ఉన్నారని అంటారు. ఇప్పుడు తండ్రి అంటారు, మీరంతా ఆసురీ మతముపై నన్ను నిందిస్తూ, అపకారం చేస్తూ వచ్చారు. ఇప్పుడు నేను అందరికీ ఉపకారం చేయాలి. పిల్లలైన మీలో చెడు దృష్టి, క్రోధం మొదలైనవేవీ ఉండకూడదు. స్వయాన్నే నష్టపర్చుకుంటారు. చెడు దృష్టి ఉన్నట్లయితే దానిది కూడా వైబ్రేషన్ వస్తుంది. ఇతరులకు కూడా ఆకర్షణ కలుగుతుంది. బాబా పదే-పదే పిల్లలకు అటెన్షన్ ఇప్పిస్తారు. పిల్లలూ, స్వయాన్ని చూసుకోండి, ఏ కర్మేంద్రియానికైనా వశమై వికర్మనైతే తయారుచేసుకోలేదు కదా! ఇది విక్రమ శకం, మొదట వికర్మాజీత్ శకం ఉండేది. తర్వాత, ఎప్పుడైతే వికర్మలు చేయడం మొదలుపెడతారో, అప్పుడు, విక్రమ శకం ఉంటుంది. ఇప్పుడు తండ్రి పిల్లలకు కర్మ-అకర్మ-వికర్మల గతిని కూడా అర్థం చేయిస్తారు. కర్మనైతే చేయాల్సే ఉంటుంది. సత్యయుగంలో మీ కర్మ అకర్మగా అవుతుంది. ఈ విషయాలన్నీ మీకిప్పుడు తెలుసు. ఇతరులైతే పూర్తిగా ఘోర అంధకారంలో ఉన్నారు. మీకు ఇప్పుడు జ్ఞానం యొక్క మూడవ నేత్రం లభిస్తుంది. త్రినేత్రిగా, త్రికాలదర్శిగా తయారుచేసేవారు ఒక్క తండ్రి మాత్రమే. ఈ డ్రామా రహస్యాల గురించి కొందరికి ఏ మాత్రము తెలియదు. మీకు మూలవతనము, సూక్ష్మవతనము, స్థూలవతనము, అన్నింటి గురించి తెలుసు. అర్ధ సమయం తర్వాత, మళ్ళీ ఇతర ధర్మాలు వస్తాయి, అవి వృద్ధి చెందుతాయి. వారిని గురువులు అని అనరు. గురువు అయితే ఒక్కరు తప్ప ఇంకెవ్వరూ లేరు అనగా సద్గతినిచ్చేవారు ఒక్కరే. ఇప్పుడు అందరి సద్గతి జరగనున్నది. వారిని ధర్మ స్థాపకులు అని అంటారు, గురువులు అని అనరు. కావున వారిని స్మృతి చేయడంతో సద్గతి ఏమీ జరగదు. వికర్మలు వినాశనం అవ్వవు, దానిని కూడా భక్తి అని అంటారు. జ్ఞానం యొక్క లైనులో కేవలం మీరు మాత్రమే ఉన్నారు. ఇది పాండవ సైన్యము. మీరు అంతా పండాలు, శాంతిధామము మరియు సుఖధామములోకి తీసుకువెళ్ళేవారు. మీ బుద్ధిలో మేము గైడ్స్ (మార్గదర్శకులము) అని ఉంది. బాబా కూడా లిబరేటర్ (ముక్తిదాత) మరియు గైడ్ (మార్గదర్శకుడు). ప్రతి ఒక్కరినీ విముక్తులుగా చేస్తారు. బాబా అంటారు, నన్ను స్మృతి చేసినట్లయితే వికర్మలు వినాశనం అవుతాయి. మళ్ళీ ఒకవేళ ఏదైనా వికర్మ చేసినట్లయితే దండన వందరెట్లు అయిపోతుంది. అందుకే, ఎంతవరకు వీలైతే అంత, పేరు అప్రతిష్టపాలు అయ్యేటువంటి వికర్మ చేయకండి. వికర్మ చేయడంతో మళ్ళీ వృద్ధి చెందుతుంది, అందుకే ఇప్పుడు చాలా జాగ్రత్త వహించండి. సోదరీ-సోదరుల దృష్టి చాలా పక్కాగా ఉండాలి. మనం బ్రహ్మాకు పిల్లలము, శివునికి మనవలము. శివబాబాతో మనం ప్రతిజ్ఞ చేసాము, అయినా మాయ చాలా మోసం చేస్తుంది. మేము లక్ష్మీ-నారాయణులుగా అవుతాము అని అనడం చాలా సహజము కానీ డైరెక్షన్ ను కూడా అమలుపరచాల్సి ఉంటుంది. పతి-పత్ని రోజంతా ఈ జ్ఞానం యొక్క విషయాలను పరస్పరంలో మాట్లాడుకుంటూ ఉండాలి. ఇరువురూ అంటారు, మేము బాబా నుండి పూర్తి వారసత్వాన్ని తీసుకుంటాము, టీచరు ద్వారా పూర్తిగా చదువుకుంటాము అని. అరే, ఇటువంటి టీచరు మళ్ళీ ఎప్పుడైనా లభిస్తారా? ఇది కేవలం మీకు మాత్రమే తెలుసు,

దేవతలకు కూడా తండ్రిని గురించి తెలియదు అన్నప్పుడు, మరి ఇతర ధర్మాల వారికి ఎలా తెలుస్తుంది. ఇప్పుడు మీకు బాబా మొత్తం సృష్టి యొక్క ఆదిమధ్యాంతాల జ్ఞానాన్ని వినిపిస్తున్నారు. ఈ జ్ఞానం తర్వాత ప్రాయః లోపమైపోతుంది. నేనే ప్రాయః లోపమైపోతాను అన్నప్పుడు, ఇక ఈ జ్ఞానం ఎక్కడ నుండి లభిస్తుంది. బాబా పిల్లలకు యుక్తిని తెలియజేస్తారు, మాకు శివబాబా వినిపిస్తున్నారని ఎల్లప్పుడూ గుర్తుంచుకోండి. నేను కూడా శివబాబా నుండి వారసత్వాన్ని తీసుకుంటున్నాను అని వీరికి తెలుసు. వీరు కూడా విద్యార్థి జీవితంలో ఉన్నారు. మీరు కూడా మనుష్యుల నుండి దేవతలుగా అయ్యేందుకు చదువుకుంటున్నారు. దేవతలు సత్యయుగంలో ఉంటారు. కలియుగంలో మనుష్యులు ఉంటారు. అందులో కూడా అనేక ధర్మాలు ఉన్నాయి. ఇవి చాలా అర్థం చేసుకోవాల్సిన విషయాలు. ఇక్కడకు రావడమైతే చాలా మంది వస్తారు, అయినా భాగ్యంలో లేకపోతే అంటారు, మాకు సంశయం కలుగుతుంది, శివబాబా వీరిలోకి ఎలా వచ్చి చదివిస్తారు, నాకు తెలియదు. అరే, శివబాబా ఒకవేళ రాకపోతే, మీ వికర్మలు వినాశనం అవ్వడానికి శివబాబాను స్మృతి ఎలా చేస్తారు. వారి స్మృతితో తప్ప వికర్మలు వినాశనం అవ్వలేవు. శిక్షలు చాలా అనుభవించాల్సి ఉంటుంది. ఇకపోతే, పైసా అంత పదవి లభిస్తుంది. ఈ రాజధాని తయారవుతూ ఉంది. రాజుల ముందు దాస-దాసీలు కూడా ఉంటారు కదా. బాబాను అడగండి, మా శరీరం ఇప్పుడు దూరమైపోతే మేము వెళ్ళి ఏమవుతాము? అప్పుడు బాబా అంతా వినిపిస్తారు. నంబరువారుగా అయితే ఉన్నారు కదా. ఈ చదువు చాలా శక్తివంతమైనది, ఇందులో సంపాదన చాలా ఉంది. మనుష్యులు సంపాదన కోసం ఎంత హైరానా పడతారు. రాత్రింబవళ్ళు బుద్ధి అందులో నిమగ్నమై ఉంటుంది. బేరాలు ఆడుతూ, వ్యాపారం చేస్తూ ఉంటారు. మీ వద్దకు కూడా పెద్ద వ్యాపారస్తులు వస్తారు. ఏం చేయాలి, తీరిక లేదు అని అంటారు. అరే, విశ్వ రాజ్యాధికారం లభిస్తుంది - కేవలం శివబాబాను స్మృతి చేయాలి. తమ ఇష్టదేవుడిని కూడా స్మృతి అయితే చేస్తారు కదా. ఏదో ఒక దేవతను స్మృతి చేయడంతో వికర్మలు వినాశనమవ్వవు, అందుకే బాబా పదే-పదే అర్థం చేయిస్తూ ఉంటారు, అప్పుడు, మాకు ఎవరూ అర్థం చేయించలేదు అని ఎవరూ ఇలా అనలేరు. పిల్లలైన మీరు ప్రతి ఒక్కరికీ సందేశమివ్వాలి. విమానం ద్వారా కరపత్రాలను వేయడం కూడా చాలా మంచిది. బాబా వచ్చారని మాకు తెలియనే తెలియలేదని అనేవారు ఎవరూ ఉండిపోకూడదు. అందుకే, ఇవన్నీ చేయాల్సి వస్తుంది.

బ్రహ్మ, శివునికి మొదటి కుమారుడు. ప్రజాపిత బ్రహ్మ, వారు కూడా తండ్రే కదా. బ్రహ్మ ద్వారా శివబాబా స్వర్గాన్ని స్థాపన చేస్తారు. బాబా అంటారు, నేను వీరి ద్వారా ఆది సనాతన ధర్మం యొక్క స్థాపన చేస్తున్నాను. జరగబోయే వినాశనం తర్వాత విశ్వంలో సుఖం, శాంతి, పవిత్రత ఉంటాయి. కల్ప-కల్పము ఈ విధంగా స్వర్గ స్థాపన జరుగుతుంది. సదా బాబా, బాబా అని అంటూ ఉండండి. బాబా అని అనడంతోనే కనుల నుండి ప్రేమ అశ్రువులు రావాలి. బాబా, మిమ్మల్ని ఎప్పుడు కలుసుకుంటాము! కానీ ఎవరైతే సమ్ముఖంలో కూర్చున్నారో, వారు అంగీకరించరు మరియు చూడనివారేమో తపిస్తూ ఉంటారు. ఆశ్చర్యము. బంధనం నుండి విడిపించండి అని రాస్తారు. కొంతమందైతే బాబాకు చెందినవారిగా అయి, మళ్ళీ మాయకు చెందినవారిగా అయిపోతారు. మళ్ళీ చివర్లో గుర్తుకొస్తుంది. మరణించే సమయంలో అందరికీ, రామ-రామ అనమని చెప్తారు, మళ్ళీ చివర్లో ఆకర్షణ కలుగుతుంది. బాబా స్మృతితో మేము వికర్మలనైతే వినాశనం చేసుకోవాలి అని అర్థం చేసుకుంటారు. బాబా అంటారు, మధురాతి మధురమైన పిల్లలూ, మీ కళ్యాణం చేసుకోండి. తండ్రి శ్రీమతంపై నడవండి. అందరికీ సందేశాన్ని ఇస్తూ ఉండండి. విమానం ద్వారా కొంతమందికి కరపత్రాలు లభించాయి, దానితో వారు మేలుకున్నారు (చరిత్ర వినిపించండి). మొత్తం విశ్వంలో, విశేషంగా భారత్ లో సుఖ-శాంతులైతే స్థాపన అవ్వాల్సిందే. అచ్ఛా!

మధురాతి మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత, బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. సోదర-సోదరీ లేక సోదర దృష్టిని పక్కా చేసుకోవాలి, చాలా జాగ్రత్తగా ఉండాలి. తండ్రి పేరును అప్రతిష్టపాలు చేసే కర్మ ఏదీ జరగకూడదు.

2. తండ్రి పట్ల ఎప్పుడూ కూడా సంశయం కలగనివ్వకూడదు. ప్రేమతో తండ్రిని స్మృతి చేయాలి. రాత్రింబవళ్ళు చదువు పట్ల ధ్యానం పెట్టి సంపాదనను జమ చేసుకోవాలి.

వరదానము:- సదా విజయం యొక్క స్మృతితో హర్షితంగా ఉండేటువంటి మరియు సర్వులకు సంతోషాన్ని

అందించేటువంటి ఆకర్షణా మూర్తి భవ

నేను కల్ప-కల్పంలో విజయీ ఆత్మను, విజయం యొక్క తిలకం మస్తకంపై సదా మెరుస్తూ ఉన్నట్లయితే, ఈ విజయ తిలకం ఇతరులకు కూడా సంతోషాన్ని అందిస్తుంది ఎందుకంటే విజయీ ఆత్మ యొక్క ముఖము సదా హర్షితంగా ఉంటుంది. హర్షిత ముఖాన్ని చూసి, ఆ సంతోషం వెనుక స్వతహాగానే అందరూ ఆకర్షితులవుతారు. అంతిమంలో ఎప్పుడైతే ఎవరి వద్ద వినేటువంటి సమయం ఉండదో, అప్పుడు మీ ఆకర్షణ మూర్తి, హర్షిత ముఖమే అనేకాత్మల సేవ చేస్తుంది.

స్లోగన్:- అవ్యక్త స్థితి యొక్క లైట్ ను నలువైపులా వ్యాపింపజేయడమే లైట్ హౌస్ గా అవ్వడము.